గౌరవనీయ న్యాయమూర్తి ఎ.రామలింగేశ్వర రావు

రిట్ పిటిషన్ సంఖ్య.44/2015

**ఉత్తర్వు:**

పిటిషనర్ తరపు న్యాయవాది యొక్కయు వాదనలు విన్నాము. మరియు కక్షిదారులు దాఖలు చేసిన ప్రమాణ పత్రమును, ప్రతి ప్రమాణ పత్రమును పరిశీలించితిమి.

ఈ కేసులోని పిటిషనర్ యొక్క తల్లి, చౌక దుకాణము నెం.19, మందమర్రి పట్టణము, అదిలాబాదు జిల్లాలో ఉన్న దానికి అసలైన చౌక ధర దుకాణదారుగా ఉండెను. మూత్రపిండము జబ్బు వలన ఆమె తేది.18-12-2009 నాడు చనిపోయెను. పిటిషనర్ ఎస్.సి.వర్గమునకు చెందినది. ఇంటర్మీడియట్ చదువును పూర్తి చేసెను. తేది.28-02-2014 నాటి జి.వో. ఎమ్.ఎస్. సంఖ్య.4లోని నిబంధనల ప్రకారము తన తల్లి చావుతో ఏర్పడిన ఖాళీలో నియమించమని ఆమె తేది.18-05-2014 నాడు ఒక దరఖాస్తును రెండవ ప్రతివాదికి సమర్పించెను. అట్టి దరఖాస్తు తరువాత తేది.17-11-2014 నాడు వేరొక దరఖాస్తును పంపించెను. అట్టి దరఖాస్తులను పట్టించుకొనందున, ప్రస్తుత రిట్ పిటిషన్ ను దాఖలు చేసెను.

ప్రతివాదులు అట్టి ఖాళీలో శాశ్వత దుకాణదారుని నియామకము చేయుటకు చర్యలు తీసుకొనే సమయమున ప్రస్తుత రిట్ పిటిషన్ ను బట్టి, ఈ కోర్టు వారు తేది.07-01-2015. నాడు ఉత్తర్వును జారీ చేసి, ప్రతివాదులు అట్టి ఖాళీకి నియామకము చేయరాదనియు, పిటిషనర్ వేసిన దరఖాస్తులను పరిశీలించాలని ప్రతివాదులను ఆదేశించిరి.

ఇప్పుడు ప్రతి ప్రమాణ పత్రమును దాఖలు చేసి, పిటిషనర్ ఆమె తల్లి చనిపోవుట ద్వారా ఏర్పడిన ఖాళీలో ఆమెను నియామకము చేయమను దరఖాస్తును వేయలేదని

పేర్కొనిరి.  పిటిషనర్ తరపు న్యాయవాది, పిటిషనర్ తేది.18-05-2014 మరియు తేది.17-11-2004 నాడు దరఖాస్తులను వేసిరనియూ, అట్టి దరఖాస్తుల కాపీలను రిట్ పిటిషన్ తో పాటు దాఖలు చేసెనని ఈ కోర్టు వారి దృష్టికి తెచ్చును.

ఈ  పరిస్థితులలో, పిటిషనరు చనిపోయిన తన తల్లి స్థానములో తనను నియమించవలెనని దరఖాస్తులు దాఖలు చెసికొనెనని ఈ కోర్టు వారు సంతృప్తి పడిరి.  దాని దృష్ట్యా, రెండవ ప్రతివాది, పిటిషనరును ఆమె తల్లి చనిపోయినందున ఏర్పడిన ఖాళీలో, తేది.28-02-2014న  జారీ అయిన జి.వో.ఎమ్.ఎస్.సంఖ్య.4 ప్రకారము ఆమె అర్హురాలైతే, ఆమె నియామకమును ఆమోదించవలెనని రెండవ ప్రతివాదికి ఆదేశాలిస్తూ, ఈ రిట్ పిటిషన్ను పరిష్కరించిరి.  పిటిషనర్ యొక్క దరఖాస్తులను పరిశీలన చేయకుండా, రెండవ ప్రతివాది, మందమర్రి పట్టణము, ఆదిలాబాద్ జిల్లాలో గల దుకాణము సంఖ్య.19లో ఏర్పడిన ఖాళీలో నియామకము చేయుటకు ఎలాంటి చర్యలను చేపట్టరాదని ఆదేశించిరి.

రిట్ పిటిషన్ తదనుగుణంగా పరిష్కరించబడుతుంది.  పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే అవి ముగించడమైనది.  ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేవు.

_ __ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

(ఎ. రామలింగేశ్వర రావు, న్యాయమూర్తి )

తేదీ.03.06.2015